నాడు



నేడు



# లక్ష్మీకుంట హొయలు

వనపర్తి జిల్లాకే తలమానికంగా ఉన్న తిరుమలయ్యగుట్ట సమీపంలోని శ్రీనివాసపురం అటవీ ప్రాంతంలో ఉన్న చిన్న నీటికుంట.. వానాకాలంలో గుట్టల నుంచి జాలు వారే నీటితో అడవి జంతువులు, పశువులు దాహార్తిని తీర్చునేవి.. వర్షాకాలం తప్పా మిగిలిన రోజుల్లో నీరుండేది కాదు.. నేడు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో చెరువుకు పునర్జీవం వచ్చింది. అడవిలోని జంతువులు, పశువులు దాహార్తికి పడుతున్న కష్టాలను తెలుసుకొని చలించి పోయారు. కుంటలో నీటిని నింపితే మూగజీవాలకు దాహార్తి తీర్చ డంతోపాటు కుంట పరిధిలో వ్యవసాయం చేసుకోవచ్చని మంత్రి నిర్ణయించి రూ.60 లక్షలతో మినీ లిఫ్ట్‌గా ఏర్పాటు చేసి లక్ష్మీకుంట అని నామకరణం చేశారు. నేడు చెరువులో అన్ని కాలాల్లో నీరు పుష్కలంగా ఉండడంతోపాటు సుందరంగా తీర్చిదిద్దబడింది.

- వనపర్తి ఫొటోగ్రాఫర్, నమస్తే తెలంగాణ



బీఆర్‌ఎస్‌లో చేరిన మహిళలతో సింగిరెడ్డి వాసంతి

## ఆడబిడ్డలకు అండగా బీఆర్‌ఎస్


- మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి
- బీఆర్‌ఎస్‌లో చేరిన 150 మంది మహిళలు

వనపర్తి అర్బన్, అక్టోబర్ 13 : చట్టసభల్లో 33శాతం మహిళా రిజర్వేషన్ కోసం పోరాడి సాధించిన ఘనత బీఆర్‌ఎస్‌దేనని బీఆర్‌ఎస్ మహిళా నేత సింగిరెడ్డి వాసంతి అన్నారు. జిల్లాకేంద్రంలోని సింగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో పెద్దమందడి మండలంలోని దొడగుంటపల్లి, మంగంపల్లి, జిల్లా కేంద్రంలోని మహిళా టైలర్లు మొత్తం150మంది శుక్రవారం సింగిరెడ్డి వాసంతి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ముందుగా వీరికి వాసంతి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డల పెండ్లి కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు, గర్భిణులకు అమ్మ ఒడి, న్యూట్రిషన్ కిట్, అలాగే బిడ్డపుడితే కేసీఆర్ కిట్, ఆడబిడ్డ పుడితే రూ.13వేలు, మగబిడ్డకు రూ.12వేలు, కిశోర బాలికలకు సన్నబియ్యం, పాఠశాల విద్యార్థినులకు హెల్త్ కిట్లను అందజేస్తుందన్నారు. రాష్ట్రంలోని మహిళలకు పెద్దపీట వేసింది తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలోనే సంక్షేమ పాలన

- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

అమరచింత, అక్టోబర్ 13 : ప్రజల సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కృష్ణంపల్లికి చెందిన బీజేపీ నాయకులు సందాయిలు, రాములు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చిట్టెం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రాజు, సుధాకర్, వెంకటన్న, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులతో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

## చేపల వలకు చిక్కిన మొసలి




వలకు చిక్కిన మొసలి

ఆత్మకూరు, అక్టోబర్ 13: చేపల వలకు మొసలి చిక్కిన ఘటన ఆత్మకూరు పట్టణంలోని పరమేశ్వర స్వామి చెరువులో శుక్రవారం చోటు చేసుకున్నది. ప ట్టణంలోని మొదటి వార్డు ఖానాపూర్‌కు చెందిన మత్స్యకారులు చెరువులో చేపలకోసం వేసిన వలకు మొసలి చిక్కింది. బయటకు తీసిన మొసలిని కాసేపటికి తిరిగి చెరువులోనే వదిలేశారు. చెరువులో మొసలి సంచరిస్తున్న నేపథ్యంలో మత్స్యకారులు, ఇతరులు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ అధికారులు సూచిస్తున్నారు. రేపటి నుంచి బతుకమ్మ సం బురాలు ఆరంభమవుతున్న పరిస్థితుల్లో పుష్కరఘాట్ వద్ద తగిన రక్షణ చర్యలు తీ సుకోవాలని పలువురు కోరుతున్నారు.

# లాస్ట్ చాన్స్

- కొత్త ఓటర్ల నమోదుకు మరో అవకాశం
- 31 వరకు గడువు పొడిగింపు
- ఫారం-6 కు మాత్రమే వర్తింపు

పెబ్బేరు, అక్టోబర్ 13: ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటికీ.. కొత్త ఓటర్ల నమోదుకు కేంద్ర ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. ఓటరు నమోదుకు ఈ నెల 31 చివరి గడువుగా నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఎవరైనా ఓటరుగా నమో దు కాని వారికి ఇదొక మంచి అవకాశంగా చెప్పుకోవచ్చు. రాష్ట్రంలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సం బంధించి ఎన్నికల సంఘం ఈ నెల 9న షెడ్యూల్ ప్రకటించింది. ఆ ప్రకారంగా నవంబర్ 30న తెలంగాణలో ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే యంత్రాంగం సెప్టెంబర్ 19 వరకు ఓటరు నమోదుకు, మార్పులు చేర్పులకు అవకాశమిచ్చింది. ఆ దరఖాస్తులు అన్నింటినీ పరిగణలోకి తీసుకొని అక్టోబర్ 4న ఓటరు లిస్టు ప్రకటించింది. అయినప్పటికీ, షెడ్యూలు వచ్చిన తర్వాత కూడా చివరి అవకాశంగా ఓటరు నమోదుకు మళ్లీ గడువు పెంచింది. ఈ గడువులో ఫారం-6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు మాత్రమే జరుగుతుంది. ఫారం 7, 8ల ద్వారా మార్పులు, చేర్పులకు అవకాశం ఇవ్వలేదు. ఫారం 6 ద్వారా ఆన్‌లైన్‌లో గానీ, నేరుగా బూత్ లెవల్ అధికారుల ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. అక్టోబర్ 4న విడుదలైన ఓట రు లిస్టు పోలింగ్ కేంద్రాల వారీగా ఉండగా, ఇప్పుడు కొత్తగా నమోదయ్యే వారి లిస్టు సప్లిమెంటుగా ప్రచురిస్తారని అధికార వర్గాలు చెప్పాయి. 2023 అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సం వత్సరాలు నిండిన వారు 31వ తేదీ వరకు ఆధార్‌కా ర్డు, వయసు ధ్రువీకరణ పత్రం అందజేస్తే మరో నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకొనే సువర్ణావకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది.



### మొత్తం ఓటర్లు 2,65,622 మంది

ఎన్నికల సంఘం ఈ నెల 4న ప్రచురించిన ఓటరు జాబితా ప్రకారం ఈ వనపర్తి నియోజకవర్గంలో మొత్తం 2,65,622మంది ఓటర్లున్నట్లు తేలింది. ఇందులో పురుషులు 1,32,971మంది కాగా, మహిళలు 1,32,644మంది, ఇతరులు ఏడుగురు ఉన్నారు. ప్రస్తుతం ఓటరు నమోదుకు గడువు పెంచడంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. గడువు విషయమై అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహిస్తే మంచి ఫలితాలుంటాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## కానిస్టేబుల్ అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన

వనపర్తి టౌన్, అక్టోబర్ 13 : జిల్లాకేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో కానిస్టేబుల్ అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన శుక్రవారం కొనసాగింది. రెండో రోజూ బెటాలియన్, ఫైర్ అండ్ కమ్యూనికేషన్, ఎక్సైజ్ కానిస్టేబుల్ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. 104మంది అభ్యర్థులకు గానూ టీఎస్‌ఎస్పీ అభ్యర్థులు 75, ఫైర్ అభ్యర్థులు 17మంది, ఒకరు జైలు వార్డెన్, 6మంది ఐటీ అండ్ కమ్యూనికేషన్ అభ్యర్థులు, నలుగురు ఎక్సైజ్ అభ్యర్థులు, ట్రాన్స్‌పోర్ట్ అభ్యర్థులు ఒకరు హాజరయ్యారు. ఈ ప్రక్రియ అనంతరం మెడికల్ పరీక్షలు నిర్వహిస్తారని ఉన్నతాధికారులు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, డీపీవో పరిపాలన అధికారి తాజుద్దీన్, సూపరింటెండెంట్ ఇంతియాజ్, కార్యాలయ సిబ్బంది అశోక్‌శెట్టి, మధు, దర్వేష్, ప్రశాంత్, వినయ్, ఆనంద్‌రెడ్డి, రాము, అజయ్‌కుమార్, రాము, స్వామి, శిరీష, రిజర్వ్ ఎస్సై అప్పలనాయుడు ఉన్నారు.



ధ్రువీకరణ పత్రాలను పరిశీలిస్తున్న అదనపు ఎస్పీ, ఇతర సిబ్బంది

# పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు ఉండాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- వనపర్తి, పెద్దమందడి, ఖిల్లాఘణపురం మండలాల్లో పోలింగ్ కేంద్రాల పరిశీలన

వనపర్తి అర్బన్/ పెద్దమందడి/ ఖిల్లా ఘణపురం, అక్టోబర్ 13 : పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. జిల్లా కేంద్రంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను శుక్రవారం సందర్శించి మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పట్టణ కేంద్రంలోని ఉర్దూ మీడియం కళాశాలలో రెండు పోలింగ్ స్టేషన్లు, నూతన గ్రంథాలయంలోని పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించారు. అనంతరం పెద్దమందడి మండలంలోని బలిజపల్లి గ్రామంలో రెండు పోలింగ్ స్టేషన్లు, పామిరెడ్డిపల్లి గ్రామంలో నాలుగు పోలింగ్ స్టేషన్లు పరిశీలించారు. పామిరెడ్డిపల్లిలో మరుగుదొడ్లు సరిగా లేవని వెంటనే మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. వీరాయపల్లి గ్రామంలోని పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించారు. కోతులకుంట తండాలో ఒక పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించి వెంటనే మరుగుదొడ్డి కట్టించాలని సంబంధిత ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. పెద్దమందడి మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ స్టేషన్ వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని తాసీల్దార్ కిషన్, ఎంపీడీవో అఫ్జల్‌ను ఆదేశించారు. ఖిల్లా ఘణపురం మండలకేంద్రంలో నాలుగు పోలింగ్ స్టేషన్లు సందర్శించిన కలెక్టర్ ప్రతి పోలింగ్ స్టేషన్‌లో విద్యుత్, మరు గుదొడ్లు, మంచినీరు, సరైన వెలుతురు, దివ్యాంగులకు ర్యాంప్ ఫర్నీచర్ తదితర వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, పెద్దమందడి, ఖిల్లా ఘణపురం తాసీల్దార్లు, పాండు, ఎంపీడీవోలు, ఆయా గ్రామ పంచాయ తీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



బలిజపల్లిలో పోలింగ్‌స్టేషన్ పరిశీలించి అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్